# నిర్మాణాత్మక మూల్యాంకనం - 2 - 2023 - 24
## ప్రథమ భాష - తెలుగు

**తరగతి : 9 ]** **(గరిష్ఠమార్కులు : 20)** **[ సమయం : 45 ని॥**

**విద్యార్థి పేరు : ............................................................ క్రమ సంఖ్య : ............**

---

**I. అవగాహన - ప్రతిస్పందన : (4 మార్కులు)**

**అ) 1. క్రింది గద్యమును చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. 1 x 4 = 4**

సుశ్రుతుడు వేదకాలం నాటి విశ్వామిత్రుని వంశానికి చెందినవాడు. వారణాశిలో ధన్వంతరి దగ్గర శుశ్రూష చేసి ఆయుర్వేదాన్ని నేర్చుకున్నాడు. శస్త్రచికిత్సలోనే కాదు ఇతర ఆయుర్వేద విద్యల్లో గొప్ప ప్రావీణ్యం సాధించి దేశం గర్వించే స్థాయికి భారతీయ వైద్యాన్ని తీసుకువెళ్లాడు. నిజానికి ప్లాస్టిక్ సర్జరీకి సుశ్రుతుడు పితామహుడు అని చెప్పడం అతిశయోక్తి కాదు.

ప్రశ్నలు :-

అ. సుశ్రుతుడు ఎందులో ప్రావీణ్యం సాధించాడు ?

ఆ. సుశ్రుతుడు ఆయుర్వేద విద్యను ఎవరి వద్ద నేర్చుకున్నాడు ?

ఇ. ఈయన దేనికి పితామహుడు అని చెప్పవచ్చు ?

ఈ. పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (12 మార్కులు)**

**ఆ) క్రింది ప్రశ్నలకు నాలుగు లేక ఐదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 2 x 2 = 4**

2. "ఆత్మకథ" పాఠ్యభాగ రచయిత జీవిత విశేషాలు రాయండి.
3. "వ్యాసం" ప్రక్రియను వివరించండి.

**ఇ) క్రింది వానిలో ఒక ప్రశ్నకు ఎనిమిది నుండి పది వాక్యాలలో సమాధానం రాయండి. 1 x 8 = 8**

4. "ఆత్మకథ" పాఠ్యభాగంలో కవి వెలువరించిన బాధామయ జీవితాన్ని మీ మాటల్లో రాయండి.

**(లేదా)**

సాహిత్యంలో కవులు ప్రకృతి వర్ణనకు ఎందుకు ప్రాధాన్యతను ఇచ్చారో వివరించండి.

**III. భాషాంశాలు : (4 మార్కులు)**

**ఈ) క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 4 x 1 = 4**

5. నేను నా మిత్రునికి <u>జాబు</u> రాశాను. (గీత గీసిన పదమునకు పర్యాయపదాలు రాయండి.)
6. "నేను శ్రీరాముని దూతను రామలక్ష్మణులు <u>క్షేమము</u>గా ఉన్నారు". అని హనుమంతుడు పలికెను. (గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి.)
7. 'ఆ లేడి పిల్లలు చంచలమైన నేత్రాలతో చెవులు రిక్కించుకొని చెంగుచెంగున దుముకుతున్నాయి'. (అలంకారాన్ని గుర్తించండి.)
8. 'పార్వతీ పరిణయం' (విగ్రహవాక్యం రాసి సమాసం పేరు రాయండి.)